విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 30, డిసెంబర్ 2022

విశ్రాంత వీఆర్వో మృతికి నివాళి

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోనీ దామవాండ్ల పల్లిలో గురువారం విశ్రాంత ఉద్యోగి దామ జయరాం రెడ్డి అనారోగ్యం తో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి. సిద్దారెడ్డి గ్రామానికి విచ్చేసి భౌతికకాయం పై పూలవ ాలలు వేసి నివళులర్పించి కుటుంబ సభ్యులును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీ రమణా రెడ్డి, నాగబయా రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ యూసుఫ్ తదితులున్నారు.

సంక్రాంతి కానుకగా పింఛన్లు రద్దు చేసిన సీఎం జగన్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: వృద్ధులు, వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళల పించన్లను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి సీఎం జగన్ పేద ప్రజల పొట్టలు కొట్టాడని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు విమర్శించారు.నగర పరిధిలోని 11,12,13,14,15 సచివాలయాల్లో పేద ప్రజల పింఛన్లను రద్దు చేస్తూ సంభందిత ఉద్యోగులు నోటీసులివ్వడంపై సీపీఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పాతవూరు రాజమ్మ కాలనీ లో ఉన్న 15 వ వార్డు సచివాలయం ఎదుట ఆపార్టీ శ్రేణులు,బాధితులతో కలసి ప్లకార్డులు పట్టుకుని ధర్నా నిర్వహించారు. ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుడు చాంద్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నగరంలోని 2,8,9,10 డివిజన్లలో పూర్తిగా పేద ప్రజలు నివాసాలు ఉన్నారని ఏళ్ళ తరబడి వస్తున్న పించన్లను సీఎం జగన్ అర్ధాంతరంగా తొలగించాడని ఏకరువు పెట్టారు.గతంలో సీఎం జగన్ రాష్ట్రమంతా తిరుగుతూ అవ్వ తాతలకు ముద్దులు పెట్టి

పించన్ 3 వేలకు పెంచుతానని నమ్మ బలికి ఓట్లు దండుకుని నేడు వారి కడుపుల మీద పడిగుద్దులు గుద్దుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ గత మూడేళ్ల కాలంలో అర్హులకు కేవలం 2 వేల ఐదు వందల రూపాయలు మాత్రమే పింఛన్ ఇచ్చాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, కార్యవర్గ సభ్యులు ఎల్లుట్ల నారాయణ స్వామి,చిత్రచేడు రామాంజనేయులు, బంగారు బాష నాయకులు మున్నా, జమీర్,శ్రీనివాసులు, రాజు, రవికుమార్, కృష్ణుడు, మోహన్, ఈడిగ ప్రసాద్, నాగప్ప, యశోదమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం వజ్రకరూరు మండలం పి సి ప్యాపిలి తాండ గ్రామంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా పేద ప్రజల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు లేవన్నారు. పేదల యొక్క కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి యొక్క అభివృదే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించి బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్ గ్రామంలోనే ఎస్సీ కాలనీకి చెందిన రాముడు (68)అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అనంతపురం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మరియు ఖోఖో జిల్లా ప్రెసిడెంట్ భీమరెడ్డి వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మరియు భీమరెడ్డి తరపున 10,000 రూపాయలు ఆర్థికసాయాన్ని విడపనకల్ మాజీ ఎంపీపీ రమణారెడ్డి గడేకల్ మాజీ సర్పంచ్ మేకల పంపాపతి, డొనేకల్ రాంబాబు అందజేశారు. నివాళులర్పించిన వారిలో గడేకల్ మాజీ ఉప సర్పంచ్ లింగన్న, నాయకులు మేకల కేశవ, మేకల వెంకటేష్, మంగళ రవి, ఉమా, ఓబులేష్ ఉన్నారు.

విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంతకల్లు: 54 వ జాతీయ పుస్తక వారోత్సవాలలో బాగంగా గురువారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిలో విశాలాంధ్ర బుక్ హౌస్ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ పుస్తక ప్రదర్శనను స్థానిక మున్సిపాల్ కమిషినర్ బండి శేశన్న,మున్సిపల్ మాజి చైర్మన్ రామలింగప్ప ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి కార్యదర్శి వీరభద్రస్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకుచిత ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా 1953 వ సంవత్సరం నుండి తెలుగు సాహిత్య వికాసం ధ్యేయంగా విశాల దృక్పథంతో నాటి నుండి నేటి వరకు సాహిత్య సేవలందిస్తున్న విశాలాంధ్ర సంస్థకు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ హౌస్ నిర్వాహకులు ప్రవీణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం 12 రోజులపాటు నిర్వహిస్తామని ప్రతి బుక్కు కొనుగోలు పై 10 శాతం తగ్గింపు ఉంటుందని ఈ అవకాశాన్ని పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి



ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ ఎస్ఎండి గౌస్,మండల కార్యదర్శి రాము రాయల్,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య,మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు,సీపీఐ నాయకులు మొరళికృష్ణ, ప్రసాద్,పుల్లయ్య,ఉమ్మర్ బాషా,దౌలా,నందు,విశాలాంధ్ర రిపోర్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు లేని నిరుపేదలకు పక్కా ఇళ్ళు నిర్మించాలని సీపీఐ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో వ్యకాస కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేశవ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు లేని నిరుపేదలకు పట్టాలిచ్చి పక్కా ఇళు నిర్మించకుండా జగనన్న కాలనీల పేరుతో కాలయాపన చేస్తున్నారని వైసీపీ పాలకులను విమర్శించారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు పంచాలని డిమాండ్ చేశారు. వ్యకాస జిల్లా కార్యవర్గ సభ్యులు బందారు శివ, దేవేంద్ర, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యుడిగా హెచ్.ఎం.డి ఆసిఫ్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రానికి చెందిన హెచ్ . మహమ్మద్ ఆసిఫ్ అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులుగా ఎంపికైనట్లు అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రెసిడెంట్ కె.ఎ.ఎస్.రిజ్వాన్ తెలిపారు . ఈ సందర్భంగా హెచ్ . మహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి , తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , వైసీపీ మండల సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు , వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వక్ఫ్ బోర్డ్ ప్రెసిడెంట్ రిజ్వాన్‌కి ఆసిఫ్ కృతజ్ఞతలు తెలిపారు

కందుకూరు ఘటన మృతులకు సంతాపం

విశాలాంధ్ర-గుంతకల్లు : మాజి సీఎం చంద్రబాబు కందుకూర పర్యటన సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తొక్కిసలాటలో ప్రమాదవషాత్తు జరిగిన సంఘటన వలన మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ క్యాంపు కార్యాలయంలో గురువారం గుంతకల్లు మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ జితేంద్ర గౌడ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఘటన జరగడం చాలా బాధాకరమని మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తక్షణమే చంద్రబాబు ఒక్కొక్కరికి 10లక్షల రూపాయలు ప్రకటించి వారి పిల్లల చదువు కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని హామీ ఇచ్చారన్నారు. మాజి మార్కెట్ యార్డ్ చేర్మన్ గుమ్మనూరు వెంకటేష్ ,పవన్ గౌడ్ ,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు కేశప్ప,రంజాన్ పాల్గొన్నారు.

రాయదుర్గం: నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనలో 8 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మృతి చెందడం అత్యంత బాధాకరమని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన టీడీపీ నాయకులతో కలిసి రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అమరుల చిత్రపటానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రమాద మృతుల కుటుంబాలకు టీడీపీ, ఆ పార్టీ నేతల నుండి రూ.24 లక్షల ఆర్థిక సహాయం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, గుమ్మఘట్ట క్లస్టర్ ఇంఛార్జీ కాలవ సన్నన్న, జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, బుదూరు తిప్పేస్వామి, వై.వెంకటేశులు, సిమెంట్ శీనా, పైతోట సిద్దన్న, కెడిమి తిప్పేస్వామి, బిసి సెల్ ధనర్జున, నాయకుల మారెప్ప,రావుత్ రాజశేఖర్, పైతోట అంజి, యువత అశోక్, దాసరి సత్తి, భజంత్రీ కృష్ణ, జావీద్, పైతోట శీనా, పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పుట్లూరు: 2023 నూతన విశాలాంధ్ర క్యాలెండర్ ను ముక్కోటి అంబికా సేవా ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ మాట్లాడుతూ విశాలాంధ్ర దిన పత్రిక ప్రజా సమస్యలపై ఎనలేని కృషి చేస్తుందని, ఎన్నో ఉద్యమాలను బలోపేతం చేస్తూ వార్తలను ప్రచురించిందని, సమస్యలపై బడుగు, బలహీన వర్గాల పత్రికగా విశాలాంధ్ర పనిచేస్తుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూ విశాలాంధ్ర ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి రవికుమార్, జయనదన్ రెడ్డి, అలాగే మహేష్, లక్ష్మీనారాయణ, అంజి పాల్గొన్నారు.

ఎనిమిది మందిని పొట్టున పెట్టుకున్న చంద్రబాబు

విశాలాంధ్ర-రాయదుర్గం: నెల్లూరు జిల్లా కందుకూరు లో బుధువారం టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన బహిరంగ సభలో 8మంది అమాయకులు మురుగు కాలువలో పడి ఊపిరి ఆడకుండా చనిపోవడం చాలా బాధాకరం. కేవలం చంద్రబాబు పబ్లిసిటీ కోసం చంద్రబాబు చేయించిన హత్యలేనని, తక్షణమే చంద్రబాబు పై కేసు నమోదు చేయాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాపు రామాచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు మాట్లాడుతూ బహిరంగ సభలు ప్రధాన రోడ్డులో కాకుండా సందులో పెడితే జనం భారీగా వచ్చినట్టు చిత్రకారిస్తున్నాడు. రైతు జిల్లా కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, గుమ్మగట్ట మండల జడ్పీటీసీ టెంకాయ్ మహేష్, గుమ్మగట్ట మండల కన్వీనర్ మంజునాథ్, వివిధ వార్డ్ కౌన్సిలర్లు నాయుకులు పాల్గొన్నారు.

సేవాగుణం ఆలవరచుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాడు: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర చుకోవాలని జడ్పీటీసీ పసుపుల హేమావతి సూచించారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మండలంలోని మరూరు గ్రామంలో గురువారం మౌలిక సదుపాయాలపై ఇంటింటా సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, చైర్మన్ బీవీ క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్రరెడ్డి, సీఈఓ ఆనందకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖర రెడ్డి, సర్పంచ్ ప్రభావతి, నారాయణ స్వామి, పసుపుల ఆది, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసులు నాయక్, పీడీ ఎం.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర- జెఎన్టియుఏ: అనంతపురంలోని పివికేకే ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జూనియర్ కళాశాలల మధ్య క్రీడా పోటీలు స్పోర్టెక్ - 2К22-23 ను శ్రీ బాలాజీ కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, సీఈవో ఏస్ సెట్ జీ. కేశవ నాయుడు ప్రారంభించారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా అంతర్భాగమని, అందుకుగాను అంతర్జాతీయ స్థాయిలో కళాశాలల క్రీడాప్రాంగణాలు అభివృద్ధిపరచామని, కళాశాల విద్యార్థినీ విద్యార్థులెందరో జె.ఎన్.టి.యూ యూనివర్సిటీ బృందాలలో ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి సంవత్సరం క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం నూతనంగా హ్యాండ్ బాల్ కోర్ట్ ను కూడా స్థాపించామని, దీనిని జీ. కేశవ నాయుడు ప్రారంభించమన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్ బాల్, హైజంప్ , లాంగ్ జంప్ లాంటి ఎన్నో క్రీడల ప్రాముఖ్యత వివరిస్తూ నిరంత సాధనతోనే క్రీడలలో విజయం సాధిస్తారన్నారు. జీ. కేశవ నాయుడు మాట్లాడుతూ" పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో ఇంత ఘనంగా జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. శారీరకదృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించి విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రొ.శ్రీనివాసులురెడ్డి, రిటైర్డ్ కేరళ డీజీపీ శంకర్ రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, బాలాజీ ఎం బీ ఏ , ఎం సి ఏ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.సుబ్బా రావు, డా.మన్మదేస్వర రెడ్డి పాల్గొన్నారు.

బెస్తలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అత్యధిక శాతం జనాభా కలిగి ఉన్న బెస్త కులస్తులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా ప్రాధాన్యతను కల్పించాలని బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ అన్నారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెస్త సేవా సంఘం సర్వసభ్య సమావేశం బెస్త తిప్పయ్య అధ్యక్షతన వాల్మీకి కళ్యాణ మండపం నందు జరిగింది. అంతకుముందు ఉరవకొండ మార్కెట్ యార్డ్ నుంచి బెస్తల కులదైవమైన గంగమ్మ దేవాలయం లో పూజలు నిర్వహించి, అక్కడి నుంచి ప్రదర్శనగా వందలాదిమంది బెస్తలు ఐక్యత వర్ధిల్లాలని, బెస్తలకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని, అన్ని స్థాయిలలో రాజకీయంగా పోటీలు చేయడానికి బెస్తలు సంసిద్ధులు కావాలని, జై బెస్త, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షులు కె.వి రమణ, తో పాటు గౌరవ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, చంద్రబాబు, నాగేంద్ర, గంగప్ప, నాగరాజు ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ అనాదిగా బెస్తలను ఈ రాష్ట్రంలో ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే గాని రాజకీయంగా బెస్తలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రాబోయే కాలంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలు బెస్తలకు రాజకీయాలలో సముచిత స్థానాన్ని కల్పించకపోతే తగిన బుద్ధి చెబుతామని పిలుపునిచ్చారు. అ స్థానిక బెస్త సంఘం నాయకులు వెంకటేశులు, హెల్త్ రమణ, రామన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికనుగుణంగా బాలికలు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని అనంతపురం లలిత కళా పరిషత్ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య తెలిపారు. అనూత నెట్వర్క్ సౌజన్యంతో ఎన్కేసీ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాప్తాడు కేజీబీవీ పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన గాజులు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా విద్యే ఆధారమన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ ముత్యాలమ్మ, ఎన్కేసీ సేవా సమితి వ్యవస్థాపకులు ఎన్. కమలనాథ్, తోట నాగరాజు, ఉపాధ్యాయురాలు సుధ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో తిరోగమనంలో రాష్ట్రం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: వైకాపా పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ధనుంజయ, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం బొమ్మనహాల్ మండలం నేమకల్ గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి మహేంద్ర, గాలి బసప్ప, ఎల్బీనగర్ మోహన్, నెమకల్ రమేష్, గాదిలింగ, కావలి శ్యామల పాల్గొన్నారు.

డబుల్ సెంచరీ సాధించిన తాడిపత్రి క్రీడాకారుడు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణం లోని ఆర్డిటి క్యాంపుకు చెందిన క్రీడాకారుడు అతి కారి జయంత్ కృష్ణ బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో హట్ అవాక్స్ న్యూజిలాండ్ టీం పైన 200 పరుగులు 21 ఫోర్లు 11 సిక్సర్స్ సాధించి నాటౌట్ గా నిలిచాడు. ఇతను భవిష్యత్తులో అండర్-19 ఇండియా జట్టుకు స్థానం సాధించాలని ఇతని లక్ష్యం. డబల్ సెంచరీ సాధించినందుకు కోచ్ లు హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ఇతను క్రికెట్లో రాణించి తాడిపత్రి ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని సీనియర్ కోచ్ సాదిక్ వలి ఆర్డిటి కోచ్ భార్గవ్ ఆకాంక్షించారు. క్రీడాకారుని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

విద్య రంగ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: విద్యావంగ అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని సర్పంచులు పరమేశ్వర, ముక్కన్న అన్నారు. గురువారం మండలంలోని నేమకల్, ఉంతకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందాయని, నాడు నేడు ద్వారా పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఉప సర్పంచ్ లోకేష్, తిమ్మప్ప, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుకలో భాగంగా ఎపి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు ట్యాబులు పంపిణి కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ గౌని లావణ్య పాల్గొని విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగమణి ప్రధానో ఉపాధ్యాయుడు, అధ్యాపకులు ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉరవకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన వజ్రకరూరు మండలం లోని వజ్రకరూర్ ప్రభుత్వ హైస్కూల్, మోడల్, కస్తూరిబా, మరియు కొనకొండలో ప్రభుత్వ హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు తో పాటు విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణి చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం.వన్నూరస్వామి, గ్రామ సర్పంచ్ మల్లిఖార్జున, ఎంపీటీసీ సభ్యులు తిప్పేస్వామి, విద్యా కమిటీ చైర్మన్ పంపాపతి, తెలుగు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గవిసిద్ధ, ఉపాధ్యాయులు పాదమ్మ, వైసిపి నాయకులు పులకుర్తి చంద్ర, ధర్మేంద్ర గౌడ, వి.తిప్పేస్వామి, బసయ్య, తదితరులు చేతుల మీదుగా అందించారు. అలాగే ఎం. హనుమాపురం గ్రామంలో సింగల్ విండో చైర్మెన్ శివరాంరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతిరావు బాపులే స్కూళ్లలో గురువారం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జడ్పీటిసి మహేష్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ నేత్రపల్లి కాంతారెడ్డి ,కన్వీనర్ బోయ మంజునాథ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరయ్యారు. సర్పంచ్ రమేష్ , ఎంపీటీసీ కలుగోడు గోవిందు, బిటిపి గోవిందు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వైకాపా నాయకులు వీరపురం.రవి, శీన, విద్యార్థులు పాల్గొన్నారు.

విడపనకల్లు: రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను అనేక గొప్ప సంస్కరణలు తీసుకువచ్చి కార్పొరేట్ విద్య కు ధీటుగా ప్రభుత్వ బడులను మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని మండల ఎంపిపి కరణం పుష్పవతి, జడ్పీటీసీ హనుమంతు , కన్వీనర్ బసన్న అన్నారు. గురువారం విడపనకల్లు మండలం కేంద్రం వి కొత్తకోట, హవళిగి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిని కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విడపనకల్లు మండల కేంద్రము ఎంపిపి కరణం పుష్పవతి, జడ్పీటీసీ హనుమంతు, కన్వీనర్ బసన్న, ఎంపిపి హవళిగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ గీతమ్మ, ఎంపిటీసిలు రాజశేఖర్, రాజమ్మ, రఘురాం, మడకశిరయ్య ట్యాబులను ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టండి

విశాలాంధ్ర - అగళి : రానున్నా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి ని చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని రాగినింగనపల్లి గ్రామపంచాయతీ లోని హనుమనపల్లి గ్రామంలో కోడిపల్లి పంచాయతీ కోడిపల్లి గ్రామం లో గురువారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు బస్సు కరెంట్ చార్జీలు గ్యాస్ ధరలు ఆకాశా నంటాయని ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రజలకు జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, విశ్రాంత డిప్యూటీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ విశ్రాంత ఉద్యోగి మల్లికార్జున, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మాజీ సింగల్విండో అధ్యక్షులు శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ సర్పంచులు శివకుమార్, రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, సౌకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన నిధులతో వార్డులను అభివృద్ధి చేస్తున్నాం

మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని 43 వార్డులను వచ్చిన నిధులతో అభివృద్ధి బాటలో నడుపుతున్నామని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశము మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అజెండాలోని అంశాలను చదివి వినిపించగా, అందులో కొన్ని అంశాలపై పలువురు కౌన్సిలర్లు తమ సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు వీధి దీపాలు, చెత్త బండ్లు రాకపోవడం, పెన్షన్లు తదితర సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం నుండి వస్తున్న నిధులతో ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, ముమ్మందు వచ్చు నిధులతో మరింత అభివృద్ధి బాటలో నడపగలమని తెలిపారు. మొత్తం వచ్చిన నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కౌన్సిల్లో కమిషనర్ వివరించారు. వార్డులు అభివృద్ధి బాటలో నడపాలంటే కౌన్సిలర్లు, ప్రజలు సహకరించినప్పుడే విజయవంతం అవుతుందని చైర్మన్ తెలిపారు. పురపాలక సంఘానికి ఆదాయం సమకూర్చే ఆస్తి నీతి పన్నుల వసూలు పై త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఆస్తి పన్ను 10.6 కోట్లు ఉండగా, ఇందులో ప్రభుత్వ భవనాలకు చెందిన3. 91 కోట్లు ఉన్నాయన్నారు. అంతేకాకుండా నీటి పన్నులు 7.6 కోట్లు ఉన్నాయని, ఈ పన్నుల వసూలు కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే విజయవంతం అవుతుందని తెలిపారు. తదుపరి మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా ఇంటి పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మరో కౌన్సిలర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోతుల నాగేపల్లి లేఔట్ లో మంత్రంగా మొక్కలు నాటారే గాని వాటి పర్యవేక్షణ విషయం మర్చిపోగా అవి పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. ఈ విధంగా కొన్ని లక్షల డబ్బు వృధా అయిందని వారు వా పోయారు. అదేవిధంగా ఇందిరా నగర్ లో ఓ మహిళకు పెన్షన్ తీసివేసినట్లు వివిధ సోషల్ మీడియాలో వచ్చిందని, కానీ ఆ మహిళకు పింఛన్ అనుమతి కూడా లభించింది అని తెలుపుతూ, పలు వివరాలను కౌన్సిల్లో వివరించారు. సచివాలయాల్లో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని, కానీ సంబంధిత సచివాలయ సిబ్బంది అక్కడ లేకపోవడంతో కౌన్సిలర్లుగా తాము నిరాశ చెందుతున్నామని, తప్పనిసరిగా సోమవారం సచివాలయ సిబ్బంది ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొత్తం మీద కౌన్సిల్ సమావేశం సజావుగా నిర్వహించడం పట్ల చైర్మన్, కమిషనర్ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పెనుజురి నాగరాజు, భాగ్యలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ షమీం, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, ఇంజనీర్ విభాగం ఈఈ సత్యనారాయణ, డి ఈ వన్నూరప్ప, వార్డ్ కౌన్సిలర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, ఇంజనీరింగ్ ఏఈలు, సిబ్బంది, పాల్గొన్నారు.

వేలంపాటలో రూ.2.43లక్షలు ఆదాయం

విశాలాంధ్ర - అగళి : అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు సె బ్ పోలీసులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వేలం వేశారు. సెబ్ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సూపరిం టెండెంట్ రవికుమార్ పర్యవేక్షణలో సెబ్ మడకశిర సీఐ భార్గవరెడ్డి, స్థానిక ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. 10 ద్విచక్ర వాహనాలకు వేలంపాట వేయగా పది వాహనాలకు జిఎస్ టీ తో కలిపి మొత్తం రూ.2,43,552 రూపాయలకు వేలంపాట వచ్చింది.దీంతో రూ.2.43లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమాకూరినట్లు సె బ్ అధికారులు తెలిపారు. అగలి లో మొదటిసారిగా ద్విచక్ర వాహనాలను వేలంపాట వేయడంతో పెద్ద ఎత్తున వేలంపాట దా రు లు వేలంలో పాల్గొన్నారు.

చేనేత కార్మికునికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని సత్యసాయి నగర్ కు చెందిన జనసేన పార్టీ కార్యకర్త చేనేత కార్మికుడు పోతిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఇటీవల మగ్గం పనిచేస్తుండగా అకస్మాత్తుగా కాలుజారి పడ్డాడు. దీంతో కాలు ఫ్రాక్చర్ అవడంతో విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారి ఇంటికి గురువారం వెళ్లి పరామర్శించి వైద్యం ఖర్చులు కింద 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ముమ్మందు కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, సీనియర్ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్, దాడి తోట కృష్ణయ్య, కాశీం, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మలయనూరు లో సీపీఐ వార్షికోత్సవ సభ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం మలయనూరు లో సిపిఐ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ సభ గురువారం జరిగింది . సీనియర్ కార్యకర్త నాగభూషణ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి గోపాల్ , మహదేవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ సిద్ధాంతాలను నియోజకవర్గంలో సిపిఐ చేసిన పోరాటాలను కార్యకర్తలకు వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం దగ్గర పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు . నియోజవర్గంలో భూ పోరాటాలు చేసి పేదవాళ్లకు భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కిందని అన్నారు . కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివలింగప్ప , రామకృష్ణ, గోపాల్ , రాందాస్ , ఈరన్న, కవిత, జయమ్మ, రవి , రఘువీర్, రాజ్ కుమార్, అశోక్, రమేష్ , ఎద్దుల ఓబన్న, లక్ష్మీదేవి, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని 25 వ వార్డు సచివాలయ పరిధిలో నివసిస్తున్న కందికుంట జయమ్మ అను వికలాంగు రాలు గురు వారం మృతి చెందింది. సమాచారం అందుకున్న 25వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు పదివేల రూపాయలను ఆమె తల్లి అయిన రామలక్ష్మ మ్మకు నగదును అందజేశారు. ముమ్మందు ప్రభుత్వం ద్వారా మరింత డబ్బులు ఇప్పించేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ మురళి గిరి, వాలంటీర్లు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత..ఇద్దరు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధి నందు గురువారం కర్ణాటక నుంచి అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని ముదిగుబ్బ పోలీసులు ఛేజింగ్ చేసి పట్టుకున్నారు. ఎస్సై హేమంత్ కుమార్ అందించిన వివరాల మేరకు సుమారు రూ.50 వేలు విలువైన 13 అట్టపెట్టెల్లో నింపి కారులో అక్రమ రవాణా అవుతున్న మధ్యాన్ని ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఛేజింగ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ వెల్లడించారు.

చిలమత్తూరు: మండల పరిధిలోని జాతీయ రహదారి కొడికొండ చెక్ పోస్ట్ లో గురువారం సెబ్ ఎస్సై ఓం సింహ ఆధ్వర్యంలో10 బాక్సుల అక్రమ మద్యం పోలీసులు సీజ్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు కొడికొండ చెక్ పోస్ట్ వద్ద సెబ్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదముతో వచ్చుట గమనించి మా సిబ్బంది సదరు కారుని నిలుపుదల చేసి తనిఖీ చేయగా 10 కార్టన్ బాక్సుల హైవార్డ్స్ చీర్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లులను స్వాధీన పరుచుకొని మద్యము తరలించుటకు ఉపయోగించిన కారు, ఇద్దరు వ్యక్తలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి హిందూపురం స్టేషన్ కు తరలించామన్నారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబులు నాగరాజు, రాజశేఖర్ మరియు హిందూపురం స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో మున్సిపల్ హద్దులను నిర్ణయిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: త్వరలో ధర్మవరం మున్సిపల్ హద్దులను నిర్ణయించి ప్లేస్ మ్యాపును తయారు చేయడం జరుగుతుందని డ్రోన్ ప్లై అధికారులు విజయ్, అల్తాఫ్ ,శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పోతుల నాగేపల్లి లేఅవుట్లో డ్రోన్ ను మున్సిపల్ కమిషనర్ లింగం నిర్మల ప్రారంభించారు. తదుపరి డ్రోన్ ప్లై అధికారులు డ్రోన్ ప్లై తీసే ఫోటోలు వాటి వివరాలను చైర్మన్కు, వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు లకు వివరించారు. అనంతరం చైర్మన్ లింగం నిర్మల మాట్లాడుతూ "జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష" సర్వేలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. నాణ్యమైన ఖచ్చితమైన హద్దు రావడానికి ఈ డ్రోన్ ప్లై పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నూరు సంవత్సరాల తర్వాత ఏపీ ఈ సర్వేలో మంచి విజయాన్ని సాధించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టడం ఆనందదాయకమన్నారు.అక్రమ భూ సర్వే నివారణకు ఈ డ్రోన్ ప్లై ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ డ్రోన్ ఫ్లోములు ఉండు విధానము ను ఫోటో తీసి ప్లేస్ మ్యాప్ గా తయారు చేసే అవకాశం ఉందన్నారు. గతంలో చైన్ లింకుతో సర్వే చేసే వారని, ప్రస్తుతం టెక్నాలజీతో అతి సులభంగా అతి తక్కువ కాలంలోనే ఈ సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గాను అభివృద్ధి బాటలో నడుపుతుండడం ప్రజల అదృష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రెహమాన్, సచివాలయ టౌన్ ప్లాన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు సమన్వయంతో పథకాలు ప్రజలకు తెలియజేయాలి

విశాలాంధ్ర-తలుపుల: సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి మండలానికి నూతనంగా నియమించిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి అన్నారు. ఈరోజు తలుపుల మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్న పథకాలు, పేద వర్గాలకు అందించే విధంగా సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పనిచేసే ప్రజలను ప్రజల మన్నలు పొందాలన్నారు. ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ఒక్కరికి అందేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగభూషణం, ఎస్ఎండి ఇస్మాయిల్, ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు పురుషోత్తం రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ డికె బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమణ, ఫయాజ్ అహ్మద్, సుదర్శన్ రెడ్డి, నరసింహారెడ్డి, షేక్షావలి, పెద్ది నాయుడు, దివాన్ వలి,కుమారి బాయ్,లోకనాథ్ రెడ్డి, దేవ, ప్రభు, పని శేఖర్ రెడ్డి ,ప్రకాష్ నగర్ అంజి, లక్క సముద్రం అంజి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా రీ సర్వే 333 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా పూర్తి

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్య సాయి జిల్లాలో 461 గ్రామాలు ఉండగా, 333 గ్రామాల్లో శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం క్రింద డ్రోన్ల ద్వారా పూర్తి అయినట్లు కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుంచి స్పెషల్ చీఫ్ కార్యదర్శి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో రీ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చేతన్ డిఆర్ఓ కొండయ్య సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా రీ సర్వే పనులు త్వరగతిన చేపట్టేలా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో ఎంపిక చేసిన 26 గ్రామాల్లో 7 గ్రామాలకు సంబంధించి ల్యాండ్ పార్సిల్ ల్యాండ్ పార్సిల్ మ్యాపులు ప్రింట్ కూడా రావడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల్లో ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అలాగే 24 గ్రామాలకు విలేజ్ మ్యాప్ కూడా రావడం జరిగిందన్నారు. గ్రౌండ్ టు థింక్ కు సంబంధించి 4 గ్రామాల్లో ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఆయా గ్రామాల్లో గ్రౌండ్ టు థింక్, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితర పనులు జనవరి 15 లోపు పూర్తి చేస్తామన్నారు. రీ సర్వేపై ఇప్పటికే అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించామన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు అందించండి

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన పథకాలను గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఒక్క కుటుంబానికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత వాలంటీర్ల పై ఉందని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సచివాలయ కన్వీనర్లకు వాలంటీర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందుకుంటున్న కుటుంబాలతో చైతన్యవంతులను చేసి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటర్లు కలిసికట్టుగా పనిచేస్తే విజయం కలిసొస్తుందని పేర్కొన్నారు.

మానత్వం చాటుకొన్న ప్రధాని

విశాలాంధ్ర - అగళి : రాష్ట్రం లోని కందకూరులో బుధవారం జరిగిన తోక్కిసలాటలో మృతి చెందిన 8 మందికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్గ్రేషియా ప్రకటించి మానవత్వన్ని చాట్టుకొన్నారని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ కొనియాడారు. అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నెల్లూరు బహిరంగ సభలో తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు బాహిరంగ సభలో జరిగిన దుర్ఘటనలో మరణించిన వారికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు 2 లక్షలు ఎక్స్ గ్రేషియ ప్రకటించి,అలాగే గాయపడిన వారికి యాబై వేల రూపాయలు ప్రకటించి ప్రగాఢ సంతాపం తెలియపరచి క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

ముదిగుబ్బ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమల ప్రకాష్ నాయుడు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి దినం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,నెల్లూరు బహిరంగ సభలో తెలుగు దేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు బాహిరంగ సభలో జరిగిన దుర్ఘటనలో మరణించిన విషయం తెలుసుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు 2 లక్షలు ఎక్స్ గ్రేషియ ప్రకటించిన బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నెల్లూరు జిల్లా పర్యటలో భాగంగా కందుకూరు పట్టణంలో బుధవారం జరిగిన రోడ్ షో రోడ్ షోల తొక్కిసలాటలో 8 మంది కార్యకర్తలు మృతి చెందడం దురదృష్టకరమని తెలుపుతూ సంతాపాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో గురువారం సంతాప సభను ఏర్పాటు ఏర్పాటు చేశారు. అనంతరం మృతి చెందిన వారందరికీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించీ, ఘన నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, చింతపులుసు పెద్దన్న, బోయ రవిచంద్ర, పరిసే సుధాకర్ లు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా టిడిపి కార్యకర్తలు ఎక్కడైనా జరిగే సభలలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి చంద్రబాబు నాయుడు తన ఆర్థిక సహాయం కూడా అందించి, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, చార గుండ్ల ఓబులేసు, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, బొట్టు కృష్ణ, అత్తర్ రహీం, సంగాల బాబు, తొగట అనిల్, బిబి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో ఆదాయం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ నందు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన మొత్తం 22వాహనములకు గురువారం వేలము నిర్వహించగా ప్రభుత్వం నకు 6,97,970/- రూపాయలు ఆదాయం సమకూరినది అని ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

ఎంఈఓ పై చర్యలుతీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఇంచార్జ్ ఎంఈఓ సుధాకర్ నాయక్ పై చర్యలు గైకనాలని కోరుతూ గురువారం కతీ జున్ కుప్ర కు వినతి పత్రాన్ని ఏఐఎస్ఎ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేదని పలుమార్లు ఎంఈఓ దృష్టికి తెచ్చిన, వారు ఎటువంటి చర్యలు తీసుకోక పోగా, సంబంధంలేని మాటలతో సమాధానం ఇవ్వడం తగదన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ, విద్యార్థులు భుజించే ఆహారంపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నాణ్యతలేని భోజనం తాగునీరు లేకపోవడంతో పాఠశాలలోని విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు ప్రమోద్, కిషోర్, చంద్రశేఖర్, కళ్యాణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు సంఘటన చాలా బాధాకరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : చంద్రబాబు పర్యటనలో కందుకూరు సంఘటనలో మృతి చెందిన, గాయపడిన వారికి నివాళులు అర్పిస్తున్నామని టిడిపి నాయకులు తెలిపారు. గురువారం పట్టణంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తో పలువురు నాయకులు ఆ సంఘటనలో మృతి చెందిన కార్యకర్తలకు సంతాపం తెలిపారు. క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు 10 లక్షలు ప్రకటించారన్నారు. రాష్ట్ర మైనార్టీ టిడిపి విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, నియోజకవర్గం అధికార ప్రతినిధి తలమర్ల మారుతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీ రామ్ నాయక్, తిరుపాలు, బేకరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ



విశాలాంధ్ర -చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి 10 పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆఖరి పరీక్షల్లో 90 శాతం పైబడి మార్కులు సాధిస్తే అలాంటి విద్యార్థులకు రూ 5,000 రూపాయలు బహుమతి అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులు పోటీపడి 90 శాతం మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. చెన్నేకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 82 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని న్యామద్దల, మేడాపురం, కనుముక్కల, వెల్దుర్తి, వెంకటపల్లి, నాగసముద్రం, సి కె పల్లి ఆదర్శ పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న 529 మంది విద్యార్థులకు ట్యాబులు మంజూరు కావడం జరిగిందని, అన్ని ఉన్నత పాఠశాలలకు చేరవేయటం జరిగింది అని ఎంఈఓ కృష్ణమోహన్ తెలిపారు. జడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, ఎంపీపీ మజ్జిగ అంజలి, మండల కన్వీనర్ బాబు, నర్సిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మనేరు నరసింహులు, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి, చిన్న పల్లి హనుమంతరెడ్డి, ఎర్రోనిపల్లి నారాయణస్వామి తోపాటు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర ప్రసాద్, ఎంఆర్సి సిబ్బంది సుబ్బారెడ్డి, శివారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరి: మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు బై జూస్ ట్యాబులను ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, కౌన్సిలర్ గిరిజమ్మ ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి జెడ్పిటిసి రాధాబాయి టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

లేపాక్షి: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమ బోధన, అత్యాధునిక సౌకర్యాలతో సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్ లు పంపిచేసిందని, నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. గురువారం ఉదయం లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ఏపి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్ లను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ట్యాబులు పంపిణీ ద్వారా నైపుణ్యం పెంచుకునే అవకాశం పాఠశాలలోని అంశాలను త్వరగా అర్థం చేసుకోగలరని తెలిపారు. అనంతరం క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరి, తహసిల్దార్ బాబు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు.

పరిగి: ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న ట్యాబుల ద్వారా తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్నారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు శాసనసభ్యులు ప్రభుత్వం తరఫున ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా ప్రమాణాలను, సాంకేతికతను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసినట్లు తెలిపారు. నాడు నేడు పనుల ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం సీఎం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని, గత ప్రభుత్వాలు పాఠశాలలను పట్టించుకున్న పాపానికి కూడా పోలేదని పేర్కొన్నారు.



బుక్కపట్నం: విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మారాల గ్రామం నందు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడం కోసమే ప్రభుత్వము ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టిందని తెలిపారు. వైస్ ఎంపీపీ ఆదినారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ శ్యామల నాయక్, సహకార సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, అగ్రి అడ్వైజరి చైర్మన్ వెంకట్ చౌదరి , వైసిపి నాయకులు రమణ చౌదరి, జగన్మోహన్ రెడ్డి, శ్రీనాథ్ యాదవ్ పాల్గొన్నారు.